విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 26, నవంబరు 2025

నిషేధిత వస్తువులు తీసుకువస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - శ్రీశైలం: శ్రీశైల దేవస్థానం పరిధిలో టోల్గేట్ వద్ద జిల్లా ఎస్పీ సునీల్ శరన్ ఐపీఎస్ ఆదేశాలు మేరకు ఆత్మకూరు డిఎస్పి రామాంజనేయ నాయక్ సూచనలు మేరకు శ్రీశైలం మహా పుణ్య క్షేత్రంకు భారతదేశ నలుమూలల నుండి, రెండు తెలుగు రాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్యలోరావడం జరుగుతుంది కావున శ్రీశైలం ప్రారంభంలోగల శ్రీశైల దేవస్థానం టోల్గేట్ వద్ద శ్రీశైలంలోకి వచ్చే వాహనాలను తనిఖీ చేసేందుకు మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా శ్రీశైలం, జి. ప్రసాదరావు పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీశైలం దేవస్థానం టోల్గేట్ వద్ద పోలీస్ సిబ్బంది మరియు శ్రీశైలం దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది 2 సెక్షన్లుగా ఉండి మూడు షిఫ్టులో 24 గంటలు పనిచేస్తూ శ్రీశైల క్షేత్రంలోకి నిషేధిత వస్తువులు అయిన మద్యము, గుట్కాలు, మాంసం రాకుండా చూడడం మరియు ఇతర మతాలకి సంబంధించిన స్టిక్కర్లతో వాహనాలు రాకుండా తనిఖీలు నిర్వహించేందుకు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు సీఐ జి.ప్రసాద్ రావు తెలిపారు.

ఘనంగా వ్యాయామ ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర-గడివేముల: మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయ దినోత్సవం కరస్పాండెంట్ రామేశ్వర రావు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నవంబర్ 25వ తేదీ అంటే గుర్తుకొచ్చేది విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమని భారతీయ వ్యాయామ పితామహుడు హ్యారి క్రో బక్ అని అన్నారు. క్రీడల వలన విద్యార్థుల శారీరక దృఢత్వం సమగ్ర అభివృద్ధిని ప్రోత్సహించడంలో వ్యాయామ ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. జీవితంలో విజయానికి అవసరమైన శారీరక దృఢత్వం పెంపొందించడంలో వ్యాయామ ఉపాధ్యాయుల తోడ్పాటు ముఖ్యమన్నారు. క్రీడల వల్ల మానసిక ఒత్తిడిని తగ్గించుకొని శారీరక దృఢత్వం పెంపొందించుకోవచ్చన్నారు.అలాగే పాఠశాలలోని వ్యాయామ ఉపాధ్యాయుడు రవీంద్ర గౌడ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో ఎంబీఎన్ రాఘవేంద్రరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు ప్రభుత్వ పథకాలు

విశాలాంధ్ర -కొత్తపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులందరికీ ప్రభుత్వం చేస్తున్న పథకాలు అందించడం జరుగుతుందని తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీవో మేరీ, నాగంపల్లి సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ టిడిపి మండల కన్వీనర్ లింగ స్వామి గౌడ్‌లు తెలిపారు. మంగళవారం మండలంలోని వీరాపురం, గువ్వలకుంట్ల గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఉన్న రైతుల ఇంటికి వెళ్లి రైతులకు ఇచ్చిన పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరస్వతి, మండల వ్యవసాయ అధికారి అమీ రున్నిసా బేగం, టిడిపి మాజీ కన్వీనర్ నారాపురెడ్డి, కో క్లస్టర్ అమర్నాథ్ యాదవ్, టిడిపి నాయకులు రామిరెడ్డి, పోత నారాయణ, వీఆర్వో శేఖర్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ఈ నెల 27న సీజ్ అయిన వాహనాలు వేలం

విశాలాంధ్ర - నందికొట్కూరు: వివిధ కేసులలో సీజ్ అయిన వాహనాలను ఈ నెల 27న పట్టణంలోని స్థానిక ఎక్సైజ్ కార్యాలయం నందు వేలం వేయడం జరుగుతుందని ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్.రవి కుమార్ సూచనల మేరకు, జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి. రాముడు ఆధ్వర్యంలో 27వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు నందికొట్కూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో సీజ్ అయిన వాహనాలు ఏడు అని, వాటిని బహిరంగ వేలం వెయ్యబడునున్నారు. వేలం పాటలో పాల్గొనే ఔత్సాహికులు ప్రభుత్వ నిబంధనల మేరకు ధరావతు చెల్లించి వేలం పాటలో పాల్గొనవలెనన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం లాంటిది

విశాలాంధ్ర - నందికొట్కూరు : ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయ సూర్య నందికొట్కూరు టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు గ్రామానికి చెందిన బిజ్జుల వసంత లక్ష్మికి రూ.2.20 లక్షలు, మొల్ల జైమున్నిసా బేగంకి రూ.35,914ల చెక్కును బాధితులకు అందజేశారు. బ్రాహ్మణ కొట్కూరు సహకార సొసైటీ చైర్మన్ సర్వోత్తం రెడ్డి, టిడిపి నాయకులు జయరామి రెడ్డి, ఖైలుల్లా బేగ్,తిమ్మారెడ్డి, రాఘవేంద్ర పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్‌గా బనగానపల్లె

విశాలాంధ్ర - బనగానపల్లె: నంద్యాల జిల్లాలో గల బనగానపల్లె రెవిన్యూ డివిజన్‌గా ఎంపిక చేశారు. మంగళవారం అమరావతిలో జరిగిన మంత్రి మండలి సమావేశంలో బనగానపల్లెను రెవిన్యూ డివిజన్‌గా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన ప్రకటించారు. దీంతో జగన్ ప్రభుత్వంలో జిల్లాల పునర్విభజన సమయంలో జిల్లా కేంద్రంగా డోన్ రెవిన్యూ డివిజన్ లో బనగానపల్లె నియోజవర్గంలోని బనగానపల్లె, కోవెలకుంట్ల, అవుకు మండలాలు, కొలిమిగుండ్ల సంజామల మండలాలు నంద్యాల రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు అయినాయి. 2024 ఎన్నికల్లో టిడిపి పార్టీ అధికారంలోకి వస్తే జిల్లాల మార్పులు చేర్పులు రెవిన్యూలో మార్పులు చేర్పులు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కాగా ఎన్నికల ఇచ్చిన హామీ మేరుకు మంత్రులతో కూడిన జిల్లాల పునర్విభజన కమిటీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికల సమయంలో అప్పటి మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి బనగానపల్లెకు డోన్ రెవెన్యూ డివిజన్ చాలా దూరంగా ఉందని కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయితే బనగానపల్లెను రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. 2024 సంవత్సరం ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రులతో జిల్లాల పునర్విభజన కమిటీ నియమించడం జరిగింది. ఈ కమిటీలో బనగానపల్లె ఎమ్మెల్యే, రాష్ట్ర రోడ్లు భువనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి స్థానం లభించడం జరిగింది. దీంతో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని బనగానపల్లె ను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు అయ్యేందుకు కృషి చేశారు. నేడు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కృషి ఫలితంగా నంద్యాల డివిజన్లో గల కొలిమిగుండ్ల, సంజామల మండలాలు డోన్ డివిజన్ గల బనగానపల్లె, కోవెలకుంట్ల, అవుకు మండలాలు కలిపి బనగానపల్లె, రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటయినాయి.

పబ్బతి వేణుపై చర్యలు తీసుకోవాలి : ఎన్.రంగనాయుడు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: పట్టణంలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తాళ్లపల్లి వీరయ్య ఆస్తులను బిల్డర్ పబ్బతి వేణు అక్రమంగా బినామీ పేర్లతో సంపాదించిన ఆస్తులపై సిబిసిఐడితో విచారణ జరిపి, అతనిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగ నాయుడు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఉప్పరపేట బాల్కొండహాల్ వద్ద ఉన్న గ్రామ కంటక భూమిలో పబ్బతి వేణు కడుతున్న బిల్డింగ్‌ని వారు పరిశీలించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనా యుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబాఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గసభ్యులు సుంకయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సోమన్న, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమిని శ్రీనివాసులు, జి.లక్ష్మీదేవి, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శశిధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగనాయుడు మాట్లాడుతూ ఉప్పరపేట బాల్కొండహాలు వద్ద ఉన్న సర్వే నెంబరు 888/పి1 గల భూమి ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తాళ్ల పల్లి వీరయ్య కుటుంబీకులకు సంబంధించిన 50 సెంట్ల గ్రామ కంటక భూమి ప్రభుత్వాన్ని మోసగించి రెవెన్యూ, మున్సిపల్ అధికా రులకు తప్పుడు ధృవపత్రాలు సృష్టించి, బిల్డర్ పబ్బతి వేణు తప్పుడు ధృవ పత్రాలతో పద్మావతినగర్ లో ఉన్న మాజీ సైనికుని భూమిని భూకబ్జా చేసి అక్కడ కూడా అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని, ఇలాంటి అనేక ప్రభుత్వ, ప్రజల భూము లను కూటమి ప్రభుత్వ అండతో భూకబ్జాలు చేసి భవ నాలు నిర్మించి ప్రజలకు మోసగించే పద్ధతిలో అమ్ముకొని కోట్ల రూపాయలు సంపాదిస్తూ సంఘకర్తగా చెప్పుకుం టున్న ఇతని ఆస్తులపై సిబిసిఐడి అధికారులు సమగ్ర విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు చేపట్టాలని లేని పక్షంలో సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భూకబ్జాలలో ఎర్రజెండాలు పాతి పేద ప్రజలకు పంచుతామని హెచ్చరించారు.

ప్రమాదాల నివారణకు కఠిన చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: రహదారి ప్రమాదాల నివారణకు సమగ్ర చర్యలు తీసుకుంటే ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని, ఇందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఆయన అధ్యక్షతన నిర్వహించిన రహదారి భద్రతా సమావేశంలో అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బీ ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, ఎఎస్పీ యుగంధర్ బాబు, డీఎస్పీ ప్రమోద్ కుమార్, డిటిసి శివారెడ్డి, ఎన్హెచ్ అధికారులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రహదారి ప్రమాదాల తగ్గింపులో ప్రజల్లో అవగాహన కీలక పాత్ర వహిస్తుందని, గత సమావేశంలో కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లాలోని నాలుగు సర్వీస్ రోడ్ల వద్ద ఎంట్రీ, ఎగ్జిట్ బోర్డులు ఏర్పాటు చేయాలని నిర్ణయించి నట్లు గుర్తుచేశారు. శాంతిరాం ఆసుపత్రి సమీపంలో రహదారిపై రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసి, అవసరమైన లైటింగ్ పెంచాలని ఆదేశించగా, 10 రోజుల్లో పనులు పూర్తి చేస్తామని ఎన్హెచ్ అధికారులు తెలిపారు. ఎఎస్పీ యుగంధర్ బాబు మాట్లాడుతూ రహదారి నిర్మాణ సమయంలో గ్రామాల ఇరువైపుల ప్రజల రాకపోకలకు అనుకూలంగా అండర్‌పాసులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాల ప్రభావంతో దెబ్బతిన్న సర్వీస్ రోడ్లను తక్షణం పునరుద్ధరించాలని ఎన్హెచ్ అధికారులను కోరారు.

స్వామిత్వలో అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్య తీసుకోండి

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : మండలంలో స్వామిత్వ పేరుతో విచ్చలవిడిగా అక్రమాలకు పాల్పడుతున్న కొందరు పంచాయతీ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఐ నాయకులు నంద్యాల కలెక్టరేట్లో మంగళవారం ఫిర్యాదు చేశారు. నంద్యాల జిల్లా సిపిఐ కార్యదర్శి రంగనాయుడు ఆదేశాలతో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్, కొలిమిగుండ్ల మండల సిపిఐ కార్యదర్శి బి.సూర్యనారాయణ, బి.కె.నరసింహులు, వీరాంజనేయులు తదితరులు నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లోని అధికారి సురేష్‌కు వినతి పత్రం అందజేశారు. మండలంలోని పలు గ్రామ సచివాలయాల పరిధిలో స్వామిత్వ పేరుతో పంచాయతీ అధికారులు, సిబ్బంది వేలకు వేలు వసూలు చేస్తూ అవినీతి అక్రమాలలో మునిగిపోయారన్నారు. అవినీతికి పాల్పడుతున్న ఆయా గ్రామ సచివాలయాలలోని అధికారులు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. భారీ ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న మండల అధికారులుచోద్యం చూస్తున్నారే తప్ప చర్యలు శూన్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా స్వామిత్వ పేరుతో ప్రజల ఆస్తులకు భద్రత కల్పించాలని పథకాన్ని తీసుకువస్తే కొందరి పంచాయతీ కార్యదర్శులకు అధికారులకు సిరులు కురిపిస్తున్నదన్నారు. గ్రామాల ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ ఇష్టానుసారంగా రూ.10వేల నుండి రూ.50 వేల వరకు ఒక్కొక్క ఇంటికి వసూలు చేస్తుండడం దారుణమన్నారు. ఉచితంగా ప్రజల ఇంటి స్థలాలు, ఇండ్లకు గుర్తింపు పత్రాలు ఇవ్వవలసిన అధికారులే ప్రజలను అమాయకులను చేస్తూ దారుణాలకు పాల్పడడం దారుణం అన్నారు. అవినీతికి పాల్పడుతున్న అధికారులు సిబ్బందిపై కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు.

చిరుధాన్యాల వినియోగం వల్ల జీవనశైలిలో అనేక మార్పులు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: చిరుధాన్యాల విని యోగం వల్ల మానవుల ఆరోగ్య, జీవన శైలిలో అనేక అనుకూల మార్పులు వస్తా యని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రముఖ ఆహార శాస్త్రవేత్త, మిలెట్స్ మాన్ ఆఫ్ ఇండియాగా పిలువబడే డాక్టర్ ఖాదర్ వలిచే భారతీయ స్టేట్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో చిరుధాన్యాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, పోషక విలువలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాటాసాని రాంభూపాల్ రెడ్డి, ఎస్బిఐ రీజనల్ మేనేజర్ సూర్య ప్రకాష్, డిప్యూటీ జనరల్ మేనేజర్ వి.హేమ, ఆర్ఎఆర్ఎస్ డైరెక్టర్ డా.జాన్సన్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.సురేఖ, రిటైర్డ్ ప్రొఫెసర్ గంగిరెడ్డి, మిల్స్ ట్స్ వ్యవస్థాపకులు రామసుబ్బా రెడ్డి, ఎస్బిఐ బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ మాట్లాడుతూ చిరుధాన్యాల వినియోగం వల్ల ఆరోగ్య పరంగా ఎంతో మేలు చేస్తుందని, శారీరక, మానసిక వికాసానికి చిరుధాన్యాలు దోహదపడతాయన్నారు. అనంతరం నంది విగ్రహాన్ని పద్మశ్రీ డా.ఖాదర్ వలికి జాయింట్ కలెక్టర్ అందజేసి శాలువతో సత్కరించారు.

రైతన్నల బాగు కోసమే రైతన్న మీకోసం : ఎంపీ శబరి

విశాలాంధ్ర - నందికొట్కూరు : రైతన్నల బాగు కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతు పక్షపాతిగా పనిచేస్తూ రైతన్నల మేలు కోసం రైతన్న మీకోసం అనే కార్యక్రమానీ ప్రారంభించడం జరిగిందని నంద్యాల ఎంపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం పట్టణంలోని నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి స్వగృహం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం అని, ముఖ్యమంత్రి రైతు పక్షపాతిగా రైతుల బాగు కోసం నిరంతరం కృషి చేస్తున్నార న్నారు. ప్రకృతి వ్యసాయం, ఆధునిక టెక్నాలజీ వినియోగం, ఫుడ్ ప్రాసెసింగ్, పెట్టుబడి సాయం రైతులకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం ఉమ్మడి కూటమి ప్రభుత్వం అన్నారు. నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మానం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి, రెడ్ రిబ్బన్ క్లబ్ కార్యక్రమాలలో భాగంగా నంద్యాల జిల్లా స్థాయిలో జరిగిన హెచ్ఐవి మరియు ఎయిడ్స్ అవగాహన కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన క్విజ్ పోటీలలో స్థానిక ఎద్దుల పాపమ్మ ఉన్నత పాఠశాల, ఎద్దుల పాపమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు మౌనిక, చాముండేశ్వరి లు తృతీయ స్థానం సాధించారు. వీరికి మూడు వేల రూపాయల బహుమతి పారితోషకాన్ని జిల్లా వైద్యాధికారులు అందించారు. విజేతలను రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరి క్లబ్ ప్రెసిడెంట్ పోలేపల్లి సత్యనారాయణ, సెక్రెటరి బైసాని ప్రకాష్, దేవిశెట్టి హరీష్ బాబు, శబరీష్ సత్యం, ఎలిశెట్టి సురేష్ కుమార్, రత్నరాజు, మా టీవీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాల్సిందే

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: కార్మిక వ్యతిరేక కార్పొరేట్ యాజమాన్యానికి అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాల్సిందేనని ఏఐటీయుసి నాయకులు డిమాండ్ చేశారు. దేశవ్యాప్త కార్మిక సంఘాల పిలుపు మేరకు బుధవారం జరిగే సమ్మెకు సహకరించాలని నంద్యాల మున్సిపల్ కమిషనర్‌ను కలిసి ఏఐటీయూసీ నాయకులు వినతి పత్రం అందజేశారు. మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్, ఆటో వర్కర్స్, ట్రాలీ ఆటో వర్కర్స్ ఒంటెద్దు వర్కర్స్, పబ్లిక్ టాయిలెట్ వర్కర్స్ కార్మిక సంఘాలతో సమ్మె ప్రాధాన్యతను కార్మికులకు జరుగుతున్న అన్యాయాన్ని తెలియజేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక రైతు వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారం కోసం బుధవారం నంద్యాల కలెక్టర్ కార్యాలయం దగ్గర జరిగే ర్యాలీ నిరసన ధర్నాకు ప్రతి కార్మికుడు కదం తొక్కాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పి.సుంకయ్య, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి డి.శ్రీనివాసులు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఓబులేసు, నంద్యాల మున్సిపల్ రంగం అధ్యక్ష, కార్యదర్శులు ప్రతాప్, రంజిత్, శివ రాముడు, కిరణ్ కార్మిక నాయకులు పాల్గొన్నారు.

మొదటి కారు పంటను దున్నేయకండి

విశాలాంధ్ర - చాగలమర్రి : ప్రస్తుతం జిల్లాలో మార్కెటింగ్ లేక అరటి ధరలు అమాంతం పడిపోయాయని, అరటి మొదటి కారు సాగు చేస్తున్న వారు పంటలను తొలగించకుండా ఉంచుకోవాలని జిల్లా ఉద్యాన అధికారి నాగరాజు తెలి పారు. మండలంలోని చిన్నవంగలి గ్రామంలో అరటి తోటలను మంగళవారం పరిశీలించారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో బాగంగా గ్రామంలో అరటి తోటలను పరిశీలించి, రైతులకు సలహాలూ, సూచనలిచ్చారు. ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 12వేల ఎకరాల్లో అరటి సాగవుతుందన్నారు. జిల్లాలో అధికంగా చాగలమర్రి, ఆళ్లగడ్డ, డోన్, ప్యాపిలి, రుద్రవరం, మహానంది, డోన్, కొలిమిగుండ్ల, బేతంచర్ల మండలాల్లో సాగు చేస్తున్నారన్నారు. ఉద్యాన అధి కారి దస్తగిరి, వ్యవసాయ అధికారి రంగనేతాజీ పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-డోన్: రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 17 ద్వారా మళ్లించిన సంక్షేమ బోర్డు నిధులను తక్షణమే బోర్డ్‌లో జమ చేయాలని కోరుతూ ఏఐటీయూసీ నాయకులు గోడ పత్రికలు విడుదల చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 17 ద్వారా మళ్లించిన సంక్షేమ బోర్డు నిధులను తక్షణమే బోర్డ్ లో జమ చేయాలని రాష్ట్రంలో 50వేల పెండింగ్ క్లెయిమ్స్ వెంటనే నిధులు విడుదల చేయాలని డోన్ సీపీఐ కార్యాలయం ఏఐటీయూసీ అనుబంధ ఆంధ్ర ప్రదేశ్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వాలు పోస్టర్ను విడుదల చేయడం జరిగింది. బిల్డింగ్ వర్కర్స్ సమస్యలు పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యంపై ఈనెల 30వ తేదీన కడపలో జరుగుతున్న రాయలసీమ నెల్లూరు జిల్లాల సదస్సులో పోరాటాన్ని రూపొందిస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, ఏఐటియుసి డోన్ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు అన్వర్, అబ్బాస్ బిల్డింగ్ వర్కర్స్ యూని యన్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.పుల్లయ్య మంగమూరి సురేంద్ర, బిల్డింగ్ ఆర్‌సిసి వర్కర్స్ యూనియన్ నాయకులు సుధాకర్ నాయుడు, యాడికి రెహమాన్ పెయింటర్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి కుమార్ సిపిఐ నాయకులు కోయిలకొండ నాగరాజు తెలి పారు. ఈ సందర్భంగా పి.సుంకయ్య మాట్లాడుతూ 55 సంవత్సరాలు పైబడిన కార్మికులందరికీ నెలకు రూ.5 వేల పింఛన్ ఇవ్వాలన్నారు. భవనిర్మాణ కార్మికులకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య భీమా తదితర సదుపాయాలు కల్పించాలన్నారు.

ప్రత్యేక అవసరాల పిల్లల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-అవుకు: ప్రత్యేక అవసరాల పిల్లలు ఉచిత సహాయ ఉపకరణాల నిర్ధారణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి అని ఎంపీడీవో రామకృష్ణ వేణి అన్నారు. మంగళవారం మండల విద్యాధికారి శ్రీధర్ రావుతో కలిసి శిబిరం గోడపత్రికను ఎంపీడీవో రామకృష్ణవేని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రత్యేక అవసరాల పిల్లలు ఈనెల 27వ తేదీన బనగానపల్లెలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించే ఉచిత సహాయ ఉపకరణాల నిర్ధారణ శిబిరంలో పాల్గొనాలని అన్నారు. ఈ శిబిరంలో పాల్గొనే పిల్లలు సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం జిరాక్స్ ప్రతులను, మూడు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను తమ వెంట తప్పనిసరిగా తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి2 వెంకటేశ్వర రెడ్డి, మండల పరిషత్ కార్యాలయ పరిపాలనాధికారి శ్రీరాములు, ఐఈఆర్‌టి రవితేజ, సిఆర్పిలు బాష, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి శ్రామికుడికి ఉపాధి పనులు కల్పిస్తాం

విశాలాంధ్ర-కొత్తపల్లి: మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న ప్రతి ఉపాధి శ్రామికుడికి పనులు కల్పిస్తామని ఎంపీడీఓ మేరి, తహసీల్దార్ ఉమారాణి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామ సచివాలయంలో ఎన్ఆర్ఈజీఎస్ పనుల గుర్తింపుపై గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ప్రతి ఉపాధి శ్రామికుడికి వంద రోజుల పని కల్పిస్తామన్నారు. అందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో ఏఓ అమిరున్నీసా బేగం, టెక్నికల్ అసిస్టెంట్ మజహర్, ఫీల్డ్ అసిస్టెంట్ కళ్యాణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రైతన్న మీకోసం కార్యక్రమంలో మంత్రి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: మండల గుంతనాల గ్రామంలో వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ గ్రామంలోని రైతుల ఇంటింటికి స్వయంగా తిరిగి రైతన్నా మీకోసం పాంప్లెట్ పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాల గురించి ఆయన రైతులకు వివరంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం టిడిపి మండల కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి, ఎంపీడీవో, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో ఉచిత బస్సు ప్రయాణం

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : మండల పరిధిలోని కురుకుంద, కొట్టాల చెరువు గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఇరు గ్రామాల టిడిపి నాయకులు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి తెలిపారు. ఆయన ప్రత్యేక చొరవ తీసుకొని ఆత్మకూరు ఆర్టీసీ డిపో మేనేజర్ చెప్పడంతో ఆర్టీసీ డిపో మేనేజర్ వినయ్ కుమార్ ఆయా గ్రామాలకు రెండు మూడు రోజులలో బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యేకు కురుకుంద, కొట్టాల చెరువు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా విజిలెన్స్ అవగాహన వారోత్సవాలను నిర్వహించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల చైర్మన్ డాక్టర్ రామకృష్ణరెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,ఏజియం నరసింహరావు, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ముఖ్య నిర్వాహకులు రాజశేఖర్, బ్రాంచ్ అధిపతి శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి విజిలెన్స్ అవగాహన వారోత్సవాల గురించి మాట్లాడారు. విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని, అవినీతి గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న వారికి అతిథులు బహుమతులను అందజేశారు.

టమోటా రైతన్నలకు ఊరట

- పర్వాలేదనిపిస్తున్న ధరలు
- పంట చివరిలో ఆదుకున్న మార్కెట్

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: ధరలు లేక రెండు వారాల క్రిందట వరకు దిగులుపడ్డ టమాటా రైతులు నేడు ఆశాజనకంగా ఉండడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ధరలను చూసి సాగు చేసిన పెట్టుబడులు కూడా వస్తాయో రావోనని ఒక దశలో అన్నదాతలు తీవ్ర ఆందోళన చెందారు. మార్కెట్లో టమేటాను అడిగే వారే లేకపోవడంతో 25 కేజీలు కలిగిన ఒక బాక్సును రూ.100 లోపే విక్రయించి చాలామంది రైతులు నష్టాలను మూటకట్టుకున్నారు. ఆలస్యంగా బోరుబావులు కింద టమోటా సాగు చేసిన రైతన్నలకు గత 20 రోజుల నుండి ధరలు కలిసి వస్తున్నాయి. పంట చేతి కొస్తున్న దశలో మార్కెట్లో రోజురోజుకు పెరుగుతున్న టమేటా ధర అన్నదాతలకు కలిసి వస్తున్నది. అయితే ఇప్పటికే పంట చివరి దశలో ఉన్న రైతులకు కూడా కొంతమేర ఊరటనిస్తున్నది. మండలంలోని మదనంతపురం గ్రామంలో బోరు బావులు కింద రైతన్నలు టమేటా సాగు చేశారు. కొందరు రైతులు ఇప్పటికే పంటను అమ్ముకోగా, మరి కొందరి రైతుల పంట కోతపడుతున్నది. మార్కెట్లో టమేట ధర రోజు రోజుకు పెరుగుతుం డడంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ తోటల వద్దకు బనగానపల్లి తాడపత్రి జమ్మలమడుగు తదితర పట్టణాల నుండి వ్యాపా రులు టమేటా కోసం వాహనాలతో క్యూ కడుతు న్నారు. ఎప్పటికప్పుడు ధరలు మారుతుండడంతో వ్యాపారులు రైతుల వద్దకు పరుగులు తీస్తున్నారు. ఇటీవల తుఫాను వల్ల కురిసిన వర్షాలతో పంట కొద్దిమేర దెబ్బతిన్న దిగుబడి తగ్గిన ధరలు ఊరటనిస్తున్నాయి. ఎకరానికి రు 60వేలు ఖర్చు చేసిన రైతన్నలకు దిగుబడి 400 నుండి 500 బాక్సులు వరకు వస్తున్నట్లు తెలుపుతున్నారు. టమేటా పండును బట్టి 25 కేజీల బాక్స్ రూ.700 నుండి రూ.900 మేరా తోటల వద్దనే వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ధరలు కలిసి వస్తుండడంతో టమేటా సాగుచేసిన రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

వైద్యుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-డోన్: ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వైద్యుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు అన్నారు. మంగళ వారం సీపీఐ కార్యాలయంలో మండల కార్యదర్శి బి.నారాయణ మాట్లాడుతూ డోన్ నియోజకవర్గానికి తలమానికమైన డోన్ ప్రభుత్వ హాస్పిటల్‌కు అధిక సంఖ్యలో పేషెంట్లు వైద్యం కోసం వస్తుంటారని, పేషెం ట్లను ఆ జబ్బును గుర్తించకుండా వారికి పరీక్షలు చేయకుండానే తూతూ మంత్రంగా జ్వరం వచ్చిందంటే జ్వరం రెండు మెడిసిన్ టాబ్లెట్లు ఇచ్చి పంపి స్తుంటారన్నారు. ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్న వైద్యులు కొత్తకోట వ్యక్తికి యాక్సిడెంట్ అయ్యి కాళ్లకు దెబ్బలతో హాస్పిటల్ పోతే అక్కడ డ్యూటీ డాక్టర్లు లేక ఎవరితో చూపించుకోవాలో తెలియని స్థితిలో ఉన్నారన్నారు. డాక్టర్ లేక పట్టించుకునే నాధుడే లేడన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోట రాముడు, పీరా, రామ్మోహన్, వరద రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలి

విశాలాంధ్ర - రుద్రవరం: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ అన్నారు. మంగళవారం మండలంలోని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సందర్శించారు. ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డా.అమర్నాథ్ రెడ్డి డా.నాగశ్రీజారెడ్డిలు ఆసుపత్రి ద్వారా ప్రజలకు అందజేస్తున్న సేవల గురించి విచారించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్య పెంచడానికి ఆరోగ్య సిబ్బంది కృషి చేయాలన్నారు. గర్భవతులు పసిపిల్లలకు వ్యాధికి నిరోధక టీకాలు సకాలంలో వేయాలన్నారు. తద్వారా మాతృ, శిశు మరణాల శాతం గణనీయంగా తగ్గించడానికి వీలవుతుందన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో..

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, బుధవారం 26, నవంబరు 2025

బకాయిపడ్డ జీతాలు చెల్లించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర - కర్నూలు : ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఒప్పంద పద్ధతిన పనిచేస్తున్నటువంటి సెక్యూరిటీ గార్డ్స్‌కు బకాయిపడిన రెండు నెలల జీతాలు చెల్లించాలని మంగళవారం ఈగల్ హంటర్ సెక్యూరిటీ కార్యాలయంలో మేనేజర్ కేజే రెడ్డిని కలిసి ఏఐటీయూసీ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప, నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి.ప్రణీత్ అధ్యక్షులు తిక్కన్న, భాస్కరు తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.మునెప్ప మాట్లాడుతూ గత రెండు నెలలుగా ఈగల్ హంటర్ కాంట్రాక్టర్ సెక్యూరిటీ గార్డులకు జీతాలు చెల్లించకపోవడం వల్ల వారి కుటుంబ పోషణకు,పిల్లల చదువులకు, ఇంటి అద్దెలకు ఇతర కుటుంబ అవసరాలకు అనేకమైన ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెల 10వ తేదీలోపు జీతాలు చెల్లిస్తామని చెప్పిన ఏజెన్సీ కాంట్రాక్టర్లు జీతాలు చెల్లించేందుకు ప్రభుత్వం నుండి మాకు రావలసిన బడ్జెట్ రాకపోవడం వల్ల జీతాలు చెల్లించలేకపోతున్నామని చెప్పడం ఎంతవరకు సమంజసమన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి కార్మికుల జీతాలు చెల్లించి, వారి కుటుంబాలను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ప్రజల ఆకాంక్షను సీఎం దృష్టికి తీసుకెళ్తా

విశాలాంధ్ర - ఆదోని : ఆదోనిని జిల్లా చేయాలన్న ఆదోని ప్రజల ఆకాంక్షను సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్సీ బీటి నాయుడు పేర్కొన్నారు. ఆదోనిన్ని జిల్లా చేయాలని పట్టణంలోని భీమాస్ సర్కిల్లో చేపట్టిన రిలే నిరాహార దీక్షా శిబిరాన్ని ఎమ్మెల్సీ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడుతూ ఎంత చరిత్ర కలిగి రెండు ముంబై గా పేరుగాంచిన ఆదోనితో పాటు ఎమ్మిగనూర్, పత్తికొండ, మంత్రాలయం, ఆలూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఆదోని జిల్లాగా ఏర్పడాలి. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఆదోని కు వచ్చినప్పుడు జిల్లా ఏర్పాటు విషయం పై మాట్లాడడం జరిగిందని, గత ప్రభుత్వం జిల్లాలు విభజించడంలో ఆదోనికి అన్యాయం చేసిందన్నారు. ప్రస్తుత అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న అప్పులను తీరుస్తూ పరిపాలన చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపేందుకు వయసుతో పని లేకుండా సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు పాటు పడుతున్నారని అన్నారు. ఆదోని జిల్లా ఏర్పాటు కోసం ఉన్న విషయాలను సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు మంత్రి లోకేష్ బాబు దృష్టికి కచ్చితంగా తీసుకెళ్లి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పల్లెపాడు రామిరెడ్డి, కోసిగి ముత్తురెడ్డి, ఆదినారాయణ రెడ్డి, న్యాయవాది లీలావతి, శంకరప్ప, నాగరాజు స్వామి, మహాదేవ్, రమేష్, వెంకోబా, కుమారస్వామి, గోపి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పత్తికి మద్దతు ధర కల్పించాలి

విశాలాంధ్ర - పత్తికొండ: పత్తి పంటకు కనీస మద్దతు ధర రూ.12 వేలు ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.రాజా సాహెబ్, సిపిఐ మండల కార్య దర్శి యు.కారుమంచి డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ, ఏపీ రైతు సంఘం ప్రతినిధి బృందం డిప్యూటీ తహసిల్దార్ శ్రీదేవి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది పత్తి పంట సాగు చేసిన రైతులు మద్దతు ధర లభించక తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. పత్తి పంట క్వింటానికి రూ.12 వేల ప్రకారం సీసీఐ కేంద్రాల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఏడాది పంటలు సాగు చేసి నష్ట పోయిన రైతులకు ఉచిత పంటల బీమా పథకం కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం నియోజక వర్గ గౌరవ అధ్యక్షులు కారన్న, మండల కార్యదర్శి సిద్ధ లింగప్ప, నాయకులు రంగన్న, నెట్టి కంటయ్య, ఉరుకుందు, ఉపేంద్ర, ఆంజనేయ తదితరులు పాల్గొన్నారు.

రైతు పక్షపాతి సీఎం చంద్రబాబు : టీడీపీ

విశాలాంధ్ర - నందవరం: ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ డబ్బులను అందించి సీఎం చంద్రబాబు రైతుల పక్షపాతిగా మారారని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయ్, టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జ్ కురువ వీరేష్ అన్నారు. మంగళవారం నందవరం, నది కైరవాడి గ్రామాల్లో ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల అన్నదాత సుఖీభవ కరపత్రాలు రైతుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల కోసం తీసుకొస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పథకాల ప్రయోజనాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ గొల్ల తాయన్న, వీరాంజనేయులు, బుక్ కీపర్ నరసన్న, వీర నాగుడు, ఈరన్న, చాకలి మల్లికార్జున, నాగరాజు, శ్రీనివాసులు, పంపయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ.. ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర -గోనెగండ్ల: మండల కేంద్రంలో మంగళవారం స్థానిక 241 బూత్‌లో ప్రతి రైతును భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం చేస్తుందని మాజీ సర్పంచ్ రంగముని, బూత్ కన్వీనర్ కోత్తింటి పక్రుర్ ద్దీన్, వార్డు సభ్యులు అక్బర్ వలి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం రైతులకు అందించిన సంక్షేమం, ముఖ్యంగా అన్నదాత సుఖీభవ రెండు విడుతల ప్రయోజనాల గురించి, వివరించి, వారి అభిప్రాయాలను తెలుసుకొని డోర్ టు డోర్ ప్రచారం చేస్తూ లబ్ధిదారులకు కరపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అగ్రికల్చర్ అసిస్టెంట్ షఫీ, కాంట్రాక్టర్ షేక్ షావలి, బండమీద గోకారి, మేకల మునెప్ప, దరగల మాబు, బోగ్గ కృష్ణ, గౌండ రహుమ్ తుల్లా,మదిరె ఉరుకుందు, చాకలి శ్రీనివాసులు, చాకలి రామచంద్ర, అక్బర్ పటేల్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, టీడీపీ పార్టీ కుటుంబసభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

కాలనీలో తాగునీటి సమస్య తీర్చండి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలోని స్థానిక ఎస్సీ కాలనీలోని నాల్గో వార్డులో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని సమస్య పరిష్కరించాలని మంగళవారం ఎంపీడీఓ ప్రభావతి దేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు బొజ్జప్ప, శాంతిరాజు మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీ కాలనీ లోని మారెమ్మ అవ్వ దేవాలయం వెనుక ఉన్న నాల్గో వార్డులో గత 45 రోజులుగా కాలనీవాసులకు తాగునీరు అందడం లేదన్నారు. దీంతో తాము తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. బీసీ కాలనీ నుంచి పైపులైను రావడంతో బీసీ కాలనీ వాసులు పైపులైనుకు అక్రమంగా రంధ్రాలు వేసుకొని కొళాయిలు వేసుకున్నారని, దీంతో తమ కాలనీకి తాగునీరు రావడం లేదన్నారు. ఈ విషయం పంచాయతీ కార్యదర్శి దృష్టికి అనేక సార్లు తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అమృత్ కుమార్, ఆనందు, అశోక్, ఎగ్రేన్, దేవమాత, విజయ్ కుమార్, వీరేష్, శాంతమ్మ తదితరులు ఉన్నారు.

ప్రైవేట్ సంస్థలతో రుణాల మంజూరుకు కృషి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: టిడ్కో గృహాల లబ్దిదారులతో ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలతో రుణాలు మంజూరు చేయించేందుకు కృషి చేస్తున్నామని మెప్మా పీడీ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మెప్మా సిఓలు, ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. మెప్మా పీడి మాట్లాడుతూ టిడ్కో ఇళ్ళల పనులు త్వరితగతిన పూర్తి అవుతున్నాయని, లబ్దిదారు లకు గృహాల అప్పగింత వేగవంతం చేసినట్లు అన్నారు. టిడ్కో నుండి రుణాలు మంజూరు కానీ లబ్దిదారులకు ఈజీ ఫైనాన్స్, ఐఎఫ్ఎఫ్ఎల్ ద్వారా రుణాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగానే లబ్ధిదారులు, ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి వడ్డీ ఇన్స్యూరెన్స్ తదితర అంశాలను వెల్లడించారు. యస్‌హెచ్‌జి సభ్యులు టిడ్కో గృహాల కోసం బుధవారం నుంచి సమావేశం జరుగుతుందని, లబ్దిదారులు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో టిడ్కో అధికారి డాక్టర్ పెంచలయ్య, సిఎంఎం భాస్కర్ రెడ్డి, డిసిఓ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక పట్ల హర్షం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: పట్టణంలోని ఆర్డర్ లేబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థి చరణ్ దేవ్ జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి, ఉపాధ్యాయులు వీర చంద్ర యాదవ్, మహేశ్వరి, శ్రీనివాసులు, శ్రీరాములు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆర్ఆర్ లేబర్ కాలనీ పురపాలక ఉన్నత పాఠశాలలో కబడ్డీ జాతీయ క్రీడకు కంపికైన చరణ్ దేవ్‌కు అభినందన సభ ఏర్పాటు చేశారు. మచిలీపట్నంలో జరిగిన కబడి అండర్ 14 విభాగంలో ప్రతిభను కనబరిచి జాతీయ పోటీలకు ఎంపిక కావడం ఎంతో ఆనందించదగ్గ విషయమని ప్రధానోపాధ్యాయుడు రవి అభినందించారు. జాతీయ కబడి పోటీలలో అత్యుత్తమమైన ప్రతిభను కనబరిచి పాఠశాలకు, తల్లి దండ్రులకు ఆదోని ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. చరణ్ దేవ్ అను విద్యార్థికి ఉత్తమ శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు రామకృష్ణకు అభినందనలు తెలుపుతూ సెలవు కప్పి పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఉపాధ్యాయులు చక్రపాణి, బ్రహ్మానంద రెడ్డి, మధుసూదన్ పాల్గొన్నారు.

జాతర సందర్భంగా ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర -ఆలూరు : మండలంలోని మొలగవల్లి గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామివారి జాతర భక్తి శ్రద్ధల మధ్య భక్తులు కోలాహలంగా కొనసాగుతోంది. జాతర ప్రత్యేక కార్యక్రమాలులో భాగంగా మంగళ వారం ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ గ్రామాల్లో ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో చిన్న ఈరన్న, తిక్కన్న, శ్రీరాములు, అనిల్ రెడ్డి, వీరేష్, మండల కన్వీనర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

తిమ్మాపురం చెరువులో మీనోత్సవం

విశాలాంధ్ర-గూడూరు: మండలంలోని మునగాల గ్రామ పరిధిలో ఉన్న తిమ్మాపురం చెరువులో మీనోత్సవం కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం మత్స్య శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన మీనోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, టిడిపి మండల కన్వీనర్ జె సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని చెరువులోకి 15 లక్షల చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులతోపాటు మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతుందని గుర్తు చేశారు. తిమ్మాపురం చెరువుపై చాలామంది ప్రజలు, రైతులు ఆధారపడి జీవిస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు పట్టణ కౌన్సిలర్ రేమట సురేష్, కలాం, టీడీపీ నేతలు పోలు, కలాం, మన్సూర్, విజయుడు, కె.విజయ కుమారు, మత్స్య శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

బృహత్తర వైద్య సేవలకు నాంది.. ప్రజల చిరకాల స్వప్నం సాకారం..

విశాలాంధ్ర - ఆలూరు: నియోజకవర్గ ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఆత్రుతగా ఎదురుచూస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనం చివరకు ప్రజల సేవకు సిద్ధమైంది. మంగళవారం ఉదయం వైభవంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంతో ఆధునిక సదుపాయాలతో కూడిన ఈ ఆసుపత్రి అధికారికంగా ప్రజల సేవలోకి ప్రవేశించింది. ఈ కొత్త భవనం ప్రారంభం కావడంతో ఆలూరు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్యసేవలు మరింత అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఆలూరు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే బుసిన విరుపాక్షి, టిడిపి ఇన్‌ఛార్జ్ వైకుంఠం జ్యోతి ముఖ్య అతిథులుగా విచ్చేసి నూతన భవనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్టడం, పలుకుల యాగం, భవన దర్శనం కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం ప్రజలతో కలసి మాట్లాడారు.

అభివృద్ధి మా ప్రథమ ప్రాధాన్యం - ఎంపీ బస్తిపాటి నాగరాజ్: ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ, ఆలూరు నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలన్న సంకల్పంతో ఈ ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకువచ్చామన్నారు. నేటి నుంచి ఈ ప్రాంతానికి రోగులు పెద్ద పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందన్నారు. ఆధునిక వైద్య పరికరాలు, నిపుణ వైద్యులు, అత్యవసర సేవలు అన్నీ ఇక్కడే అందుబాటులో ఉంటాయన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండడం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోంది అని తెలిపారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ యార్డ్ చైర్మన్ బిలేకల్ వెంకటేష్, మండల కన్వీనర్ శీనప్ప, ఆస్పరి మేకల్ రంగనాథ్, బెంగళూరు కిషోర్, చిన్న ఈరన్న, మలగవల్లి తిక్కన్న, జనసేన కోఆర్డినేటర్ రంజిత్ కుమార్, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మల్లికార్జున, వెంకటేష్, వరుణ్, వీరేష్, స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు హాజరయ్యారు.

జిల్లాతోనే ఆదోని అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: పశ్చిమ ప్రాంతమైన ఆదోని ఆదోని డివిజన్ కేంద్రంలో అన్ని రకాల వనరులు ఉన్న అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి, నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ మంగళవారం అమరా వతిలోని ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో జరిగిన సమావేశంలో పలు సమస్యలను వివరించారు. ఆదోని డివిజన్ కేంద్రం అభివృద్ధికి అవసరమైన ప్రాథమిక సమస్యలు, భవిష్యత్తు అభివృద్ధి ప్రణాళికల గురించి క్లుప్తంగా వివరించడం జరిగిందని ఆమె మీడియాకు తెలిపారు. ఆదోని జిల్లా గా ఏర్పడే అన్ని అర్హతలు కలిగి ఉందని, ప్రజలు ఎన్నో ఏళ్లుగా డిమాండ్ ను వినిపిస్తున్నారని లోకేష్ కు వివరించడం జరిగిందన్నారు. 44 గ్రామాలతో కూడిన ఆదోని మండలంలో పరిపాలన పరంగా సులభతరం కావడానికి ప్రభుత్వం చేపట్టే సేవలో ప్రజలకు త్వరగా అందడానికి మూడు మండలాలుగా విభజన చేయాలని ఆమె గొంతుక వినిపించినట్లు చెప్పారు. మౌలిక వసతులు, అభివృద్ధి రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు వంటే సమస్యలను పరిష్కరించేందుకు అవకాశాలు సులభద్రమవుతాయ న్నారు. ఆదోని పరిసర ప్రాంతాల్లో పరిశ్రమలు, స్టార్టప్ సపోర్ట్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు స్థాపించి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునికరిం చడం కొత్త కోర్సులు, కాలేజీలు ఏర్పరచలని అభ్యర్థించడం జరిగిందన్నారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఎంతో ఓపికతో చెప్పే ప్రతి అంశాన్ని శ్రద్ధగా వింటూ ఆదోని అభివృద్ధిపై త్వరలోనే స్పష్టమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇవ్వడం జరిగిందనారు. ఆమెతోపాటు అమరావతి విద్యాసంస్థల అధినేత రామకృష్ణ పాల్గొన్నారు.

బెస్ట్ రైడర్‌లో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మండలంలోని పెద్ద హరివనం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి బారికి మల్లికార్జున బెస్ట్ రైడర్ అవార్డు అందుకుని, రాష్ట్ర స్థాయిలో బంగారు బతకము కైవసం చేసుకొని, జాతీయ స్థాయికి ఎంపిక అయ్యింది. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ చంద్రారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ రామన్న హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం పెద్ద హరివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థి బారిక మల్లికార్జునకు అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ కబడ్డీ ఎస్జిఎఫ్ అండర్ 14 రాష్ట్రస్థాయి బాలుర విభాగంలో ఈనెల 22 నుండి 24 వరకు కృష్ణాజిల్లా మచిలీ పట్నంలో ఎంతో ప్రశ్నాత్మకంగా నిర్వహించడం జరిగిందన్నారు. పోటీలో బంగారు బతుకమ్మ సాధించడానికి కెప్టెన్‌గా వ్యవహరించి విజయానికి తోడ్పడ్డాడ న్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: విద్యార్థులకు నైపుణ్యత కలిగిన విద్యను అందించి పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాధికారి సామ్యేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా, మోడల్ స్కూల్, ఎరుకల చెరువు ప్రాథమిక, ఉన్నత పాఠశాల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మోడల్ స్కూల్లో పాఠశాల ప్రార్థనలో పాల్గొని అనంతరం పదవ తరగతి విద్యార్థుల వంద రోజుల ప్రణాళిక పాఠ్యాంశ బోధన ఇంగ్లీష్, ఫిజికల్ సైన్స్, గణితం తదితర సబ్జెక్ట్ గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సాంకేతిక పద్ధతులను ఉపయోగించి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన చేయాలని ఆయన సూచించారు. కస్తూర్బా స్కూల్లో ఆరవ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్ పాఠ్యాంశాన్ని బోధించి పదాలు వ్రాయించారు. పదవ తరగతి విద్యార్థులకు ఫిజికల్ సైన్స్ పాఠంశాన్ని బోధించి ప్రశ్నలు అడిగారు. ఎరుకలచెరువు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు ఎలా సిద్ధపడుతున్నారని విద్యార్థులను అడిగారు. జీవశాస్త్రం, భౌతిక శాస్త్రం బోధనపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ కుమార్, కస్తూర్బా ప్రిన్సిపల్ చైతన్య స్రవంతి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ నిర్మల కుమారి, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సిబ్బంది సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ టు గ్లోబల్ జర్నీ

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : స్థానిక క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అంజనస్ ఫౌండేషన్ కర్నూలు వారి సంయుక్త ఆధ్వర్యంలో డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థులకు ఆరు నెలల ఇంటర్న్‌షిప్ కోర్స్ పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.ఇందిరాశాంతి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ తృతీయ సంవత్సర డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ తప్పనిసరి అని ఎట్టి పరిస్థితులలోను గైర్హాజరు కాకూడదని, తప్పనిసరిగా కళాశాలకు హాజరై ఇంటర్న్‌షిప్ పూర్తి చేయాలని తెలిపారు. అంజనాస్ ఫౌండేషన్ సలహాదారులు, విశ్రాంత ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, టెక్నికల్ స్కిల్స్, కంప్యూటర్ స్కిల్స్, లైఫ్ స్కిల్స్ వంటి గ్లోబల్ స్కిల్స్ ను నేర్చుకోవాలని అప్పుడే మంచి భవిష్యత్తును పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి కాడేట్ యూత్ ఎక్స్చేంజి ప్రోగ్రామ్‌లో భాగంగా అంతర్జాతీయ క్యాంపులో పాల్గొన్న థర్డ్ బిఎస్సి విద్యార్థి సతీష్‌ను అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్స్ జె. హేమంత్, ఇంటర్న్‌షిప్ సమన్వయకర్త డా.మాదన్న, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా.ఫక్రున్నిసా బేగం, అధ్యాపకులుడా. సోమశేఖర్ పాల్గొన్నారు.

ఆలయ గోపురం నిర్మాణం కోసం భూమి పూజ

విశాలాంధ్ర - నందవరం: మేజర్ గ్రామ పంచాయతీ నందవరంలో వెలసిన శ్రీ మాతా బంగారమ్మ అవ్వ దేవాలయ గోపురం నిర్మాణం కోసం మంగళవారం గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో పురోహితులు సూగూరు గోపాల్ స్వామి ద్వార ఆలయ కార్య నిర్వాహకలు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహకులు మాట్లాడుతూ ఆలయ గోపురం నిర్మాణానికి దాదాపుగా రూ.12 నుంచి రూ.15 లక్షల దాకా ఖర్చు అవుతుందని, ఇటీవల రూ.5లక్షల వ్యయంతో కుమ్మరి వీధి దగ్గర శ్రీ మాతా బంగారమ్మ అవ్వ దేవాలయ ముఖ ద్వారం నిర్మించడం జరిగిందన్నారు. అమ్మవారి రాజా గోపుర నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భక్తులు స్వచ్ఛందంగా ముందుకి వచ్చి విరాళాలు ధన, వస్తురూపేనా ఏ విధంగా అందించిన స్వీకరిస్తామన్నారు. గోపురం నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములై అమ్మవారి కృపా కటాక్షాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సంజీవ నాయుడు, ఆలయ పెద్దలు దేవుళ్ళ పెద్ద రామన్న, చుక్క మల్లేష్, ఒంటెద్దు మల్లేష్, యస్ లింగమూర్తి, వీరేష్, గడ్డం చిన్న రాముడు, రాజోలి భీమశేఖర్, బండెద్ది రాజు, పూజారి బంగారి, దండు నాగరాజు, రాజోలి నాగేష్, గుంటెప్ప, గుడిసి రాముడు, గడ్డం నాగప్ప, మాలే గురు రాజ్, వడ్డే గోపాల్ తదితరుల తో పాటు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విద్యాశాఖ నూతన కార్యాలయానికి భూమి పూజ

విశాలాంధ్ర - ఓర్వకల్లు : మండలంలోని నూతన మండల విద్యాశాఖ కార్యాలయం భూమి పూజ కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా పా ణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పాల్గొని, భూమి పూజ చేసి, పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విద్యాసాగర్ ఎంపీడీవో నాగ అనసూయ ఎంఈఓ ఓంకార్ యాదవ్, శ్రీధర్ బాబు, మండలం టిడిపి మండల కన్వీనర్ దుగ్గుపాటి నాగిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి, రాంభూపాల్ రెడ్డి, లక్ష్మీ కాంత్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సుధాకర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, ఏసేపు, రామకోటేశ్వరరావు, చంద్రశేఖర అప్ప, అల్లా బాబు పాల్గొన్నారు.

భూ ఆరోగ్యం.. భూసార పరీక్షలపై విద్యార్థులకు శిక్షణ

విశాలాంధ్ర - కోడుమూరు : వ్యవసాయ శాఖ అధికారులు మండలంలోని ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్‌లో పీఎంశ్రీ కార్యక్రమం కింద విద్యార్థులకు భూ ఆరోగ్యం,భూసార పరీక్షల అవసరంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం కోడుమూరులోని మోడల్ స్కూల్ నందు మండల వ్యవసాయ అధికారి ఎస్.రవిప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కర్నూలు సబ్ డివిజన్ ఏడీఏ ఎం.సాలురెడ్డి పాఠశాల, కళాశాల విద్యార్థులకు మట్టి ప్రాధాన్యం,నమూనాలు సేకరణ విధానం, రసాయన ఎరువుల వినియోగం తగ్గించి, భూమి ఆరోగ్యం కాపాడే పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆశాజ్యోతి, మట్టి పరీక్ష కేంద్రం వ్యవసాయ అధికారి హరిప్రియ, ఆత్మ బీటీఎం చక్రవర్తి నాయక్, ఆసిఫ్ బాష తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుకు ఈ నెల 30 వరకు గడువు

విశాలాంధ్ర - సి.బెళగల్: ఇల్లు నిర్మించుకోవాలనుకునే వారు ఇళ్ల నిర్మాణాలకు దరఖాస్తు చేసుకొనే ఆసక్తి గల వారికీ ఈ నెల 30వ తారీకు వరకు గడువు ఉందని హౌసింగ్ పీడీ చిరంజీవి అన్నారు. మంగల వారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో హౌసింగ్ పీడీ చిరంజీవి హౌసింగ్ ఏఈ సుమంత్, వర్క్ ఇన్స్పెక్టర్ రంగన్నలతో కలిసి ఇళ్ల నిర్మాణాలపై అవగాహన కల్పించారు. ఖాళీ స్థలం, బేస్ మెట్ అయి వదిలిన స్థలం ఉండాలని, ఇది వరకు గతంలో వాటికి బిల్లులు తీసుకున్న వారు అనర్హులు అన్నారు.

బాలనాగిరెడ్డిని విమర్శించే అర్హత లేదు

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని విమర్శించే అర్హత ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి రెడ్డికి లేదని వైసీపీ నాయకులు లక్ష్మన్న విమర్శించారు. మంగళవారం పెద్దకడబూరులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రాలయంలో బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి రెడ్డి ఎమ్మెల్యే బాలనాగిరెడ్డిని, వైసీపీని మంత్రాలయంలో పాతాళానికి తొక్కాలంటూ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. తమ ఎమ్మెల్యే గురించి మాట్లాడే ముందు ఆయన కుటుంబం గురించి తెలుసుకొని మాట్లాడాలన్నారు. ఆదోని ఎమ్మెల్యేగా తాను గెలిచినప్పటి నుంచి భూ కబ్జాలు, దౌర్జన్యం, రౌడీయిజం, మామూలు వసూళ్ల వంటి ఎన్నో అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.

రైతన్నకు అండగా చంద్రన్న : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - ఓర్వకల్లు : మండలంలోని గుట్టపాడు గ్రామంలో వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని రైతుల ఇంటింటికి తిరిగి రైతన్న మీకోసం పాంప్లెట్లను పంపిణీ చేస్తూ రైతులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ రైతు దేశానికి వెన్నుముక్క లాంటివాడు మీరు పండించే ప్రతి గింజ ప్రతి పంట మన రాష్ట్రానికి బలం మీరు రాష్ట్రానికి నిజమైన సంరక్షకులు మీ శ్రమతో నిబ్బరంగా నిలిచే సహన శక్తితో మాత్రమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కల నిజమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విద్యాసాగర్, ఎంపీడీవో నాగ అనసూయ,ఏవో మధుమతి, మండల కన్వీనర్ దగ్గుపాటి నాగిరెడ్డి, గుట్టపాడు సర్పంచ్ మోహన్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండండి : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర - కర్నూలు : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ కర్నూలు పోలీసులు ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించడానికి వినూత్నంగా పలు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సంధర్భంగా మంగళవారం కర్నూలు నాల్గవ పట్టణ పిఎస్ పరిధిలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కర్నూలు నాలుగవ పట్టణ సిఐ విక్రమసింహా వినూత్నంగా ఆటో లో మైకు పెట్టించి , ఆటో కు ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించి సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. సైబర్ నేరాల వల్ల మోసపోయిన వారిలో ఎక్కువగా యువత ఉంటున్నారని, ఖచ్చితంగా యువత సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులు తెలియజేస్తున్నారు. బ్యాంకు ఖాతా, ఏటీఎం పిన్ నెంబర్లు, ఓటిపి వివరాలు తెలియని వ్యక్తులకు చెప్పకూడదన్నారు. వాట్సాప్, ఫేస్బుక్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, వంటి సోషల్ మీడియా లలో ఆన్లైన్ పార్ట్ టైం ఉద్యోగాలు ఇప్పిస్తామని, ఓటిపి ఫ్రాడ్స్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఫేక్ లోన్ యాప్స్, డిజిటల్ అరెస్ట్ పలు రకాలుగా సైబర్ నేరగాళు ప్రజలను మోసాలు చేస్తున్నారన్నారు.

రోడ్డు నియమాలను పాటించాలి

విశాలాంధ్ర - సి.బెళగల్: వాహనాలు నడిపే వాహన దారులు కచ్చితంగా రోడ్డు నియమాలను పాటించాలని ఎస్సై వేణుగోపాల్ రాజు అన్నారు. మంగళ వారం ప్రధాన రోడ్డులో వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి ఆయన మాట్లాడుతూ వాహనాల నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడు కోవాలని ఎస్సై వేణుగోపాల్ రాజు వాహనదారులకు సూచించారు. ప్రధానంగా హెల్మెట్ శిరస్సుకు భద్రత అని, వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

మంచు కురిసే వేళలో...

విశాలాంధ్ర-అవుకు: వేకువ జామున మంచు కురిసే దృశ్యాలు అరకు ప్రాంతాలలో కనిపించడం సహజంగా చూస్తూ ఉంటాం. కానీ అవుకు పట్టణ శివారులో సింగనపల్లి రహదారిలో మంగళవారం ఉదయము దట్టమైన పొగ మంచుతో రహదారులు కమ్ముకొని వాటి మధ్య సూర్య కిరణాలు ప్రసరిం చడంతో ప్రకృతి శోభ నైనానందకరంగా కనిపించింది. ఓవైపు దట్టమైన పొగ మంచు పర్యాటకులను ఆకర్షిస్తు ండగా, మరోవైపు పొగ మంచు కారణంగా కంది పంట పూత రాలి పోతుంది అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. దట్టమైన పొగ మంచు అల్లుకోవడంతో వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొనగా కొంత సమయం మేరకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

కర్నూలు డీసీసీ కొత్త అధ్యక్షుడి ఎన్నికకు దరఖాస్తు చేసుకోవచ్చు

విశాలాంధ్ర - కర్నూలు సీటీ : కర్నూలు జిల్లా కొత్త డిసిసి అధ్యక్షుడి కొరకు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని కాంగ్రెస్ కేంద్ర కమిటీ పరిశీలకులు ఏఐసిసి కార్యదర్శి హెచ్‌సి యోగేష్ తెలిపారు. శనివారంజిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏపీసిసి అబ్జర్వర్లు సాకే శంకర్, సొంటి నాగరాజుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యోగేష్ మాట్లాడుతూ కొత్త డీసీసీని ఎన్నుకొనుటకు కాంగ్రెస్ పార్టీ మంచి అవకాశం ఇచ్చిందని, కాంగ్రెస్ పార్టీలో అర్హులైన వారు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. డిసిసి కొత్త అధ్యక్షుడి ఎన్నిక కొరకు కార్యకర్తల అభిప్రాయం తెలుసుకునేందుకు 26వ తేదీ ఉదయం 10 గంటలకు కోడుమూరు నియోజకవర్గంలోని గూడూరులో, 27వ పత్తికొండ, సాయంకాలం 4 గంటలకు ఆలూరులో, 28వ తేదీ ఉదయం 10 గంటలకు ఆదోనిలో,సాయంత్రం గంటలకు ఎమ్మిగనూరులో, 29వ తేదీ ఉదయం 10 గంటలకు మంత్రాలయం, సాయంకాలం 4 గంటలకు కర్నూలు నియోజకవర్గ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఉంటుందని యోగేష్ తెలిపారు. నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు తెలుసుకుని నివేదికను అధిష్టానానికి పంపనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు, మాజీ డిసిసి అధ్యక్షులు కె.బాబురావు, యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి జి నాగ మధు యాదవ్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, ఐఎన్టీయూసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి బాషా, ఎమ్మిగనూరు, పత్తికొండ, కోడుమూరు నియోజకవర్గాల కోఆర్డినేటర్లు ఎం కాశీం వలి, బి క్రాంతి నాయుడు, అనంతరత్నం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక: కోడుమూరు పట్టణ వైసీపీ నాయకులు కోడుమూరు కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ ఆధ్వర్యంలో కేంద్ర కాంగ్రెస్ కేంద్ర కమిటీ అబ్జర్వర్ హెచ్‌సి యోగేష్ గారి మరియు ఏపీసిసి అబ్జర్వర్లు సాకేశంకర్ సొంటి నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జే బండి రాజు, హలన్ కుమార్, డి.శేషు, బి.నాగేష్, మారెప్ప, ఎం.బాబు, లాసెటరన్స్, సల్మాన్, దానియేలు, ఏసేపు జమన్నలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

బాల్యవివాహాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర -గోనెగండ్ల: మండల కేంద్రంలో మంగళవారం స్థానిక వెలుగు ఆఫీస్ నందు బాల్య వివాహాల పై అవగాహన సదస్సు, మరియు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మణి మంజరి, ఎపీఎం హేమలతలు మాట్లాడుతూ నయి చేతన4.0 మార్పు కోసం ముందడుగు అనే జెండర్ సమానత్వం అనే అంశం గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ఆన్‌లైన్‌లో వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రారంభోత్సవం గురించి వీడియోలు చూపించడం, ఈ నెల 25వతేదీ డిసెంబర్ 23వతేది వరకు రోజువారీ కార్యక్రమాలు చేయాలని షెడ్యూల్‌ని విడుదల చేయడం గురించి తెలిపారు. మండల సమాఖ్య ఆఫీస్ లో జెండర్ సమానత్వం అనే అంశం గురించి అన్ని విషయాలు తెలియజేసి, ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిసిలు, ప్రభాకర్, శ్రీనివాసులు, మౌలాలి, జయన్న, హరి, ఎంపీడీవో సిబ్బంది వడ్ల రాధిక, విఓఏలు, గ్రామ సంఘాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

రైతన్నల సమస్యల కోసం కృషి చేస్తా

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు మండల పరిధిలోని గార్లదిన్నె గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో గడప గడపకు వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ పనితీరు పట్ల రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, అధికారులు, రైతులు, మహిళలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్‌ను సందర్శించిన శాస్త్రవేత్తలు

విశాలాంధ్ర - పెద్దకడబూరు: మండల కేంద్రంలోని టిడిపి రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి రమాకాంత్ రెడ్డి ఆయిల్ పామ్ తోటను మంగళవారం సీఐఆర్ ఏడీ కంపెనీ నుండి ఇండోనేషియా శాస్త్రవేత్త విజయన్, లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఆదిత్య సందర్శించి రైతులకు పామాయిల్ తోటల సాగు పైన సూచనలు సలహాలను ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని ఇచ్చే పంట ఆయిల్ పామ్ పంట అన్నారు. ఉద్యాన శాఖ నుంచి వంద శాతం సబ్సిడీతో మొక్కలు ఇవ్వడంతో పాటు, నాలుగు సంవత్సరాల పాటు మెయింటెనెన్స్ ఖర్చుకై తోడ్పాటు అందిస్తుందని పేర్కొన్నారు. ఈ ఆయిల్ పామ్ పంట సాగును చేయాలనుకున్న రైతులు మీ దగ్గరలోని రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని కోరారు. టిడిపి రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమకాంత్ రెడ్డి, మండల ఉద్యాన శాఖ అధికారి అపర్ణ, వ్యవసాయ శాఖ అధికారి సుచరిత పాల్గొన్నారు.

సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మిరప పంట సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని, తద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని ఉద్యానవన శాఖ జిల్లా అధికారి రాజా కృష్ణ, బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ రాఘవేంద్ర చౌదరి వెల్లడించారు. మంగళవారం మండల పరిధిలోని హనుమాపురం గ్రామంలో హెచ్‌ఓ అపర్ణ, ఏవో సుచరిత ఆధ్వర్యంలో మిరప సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మిరప పంటకు సాగు, పంటకు సంబంధించిన వివిధ దశలలో సోకే తెగుళ్లు, వాటి నివారణ చర్యలు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో లివింగ్ ఫుడ్ ప్రాజెక్టు అసిస్టెంట్ మేనేజర్ సుమంత్, మైక్రో ఇరిగేషన్ ఏవో నాగరాజు, జెడ్బీఎన్ఎఫ్ ఇంచార్జ్ పద్మ, టీడీపీ నాయకులు బీపీ ఈరన్న, వ్యవసాయ సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-గూడూరు: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మండల టిడిపి కన్వీనర్ జె.సురేష్ అన్నారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని పెంచికలపాడు గ్రామంలో జె సురేష్, ఏపీ సి ఎన్ ఎఫ్ డి పి ఓ మాధురి, మండల వ్యవసాయ అధికారి దస్తగిరి రెడ్డి, కురువ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వెంకట రాముడు, స్థానిక ఎంపిటిసి మద్దిలేటి పర్యటించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిరంతరంగా కృషి చేస్తుందని, రైతు సంక్షేమానికి అందించే ప్రతి సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులను కోరారు. రైతన్న మీకోసం కార్యక్రమం తో రైతులు, ప్రజలకు ప్రయోజనకంగా మారుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ జిల్లా అధికారులు గిరి మోహన్ రెడ్డి, టిడిపి నేతలు కర్ణం చిన్న గిడ్డయ్య, నాగేష్, బ్రహ్మయ్య, తిప్పన్న, జానకి రాముడు, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవ స్వామి రథోత్సవం సందర్భంగా కబడ్డీ పోటీలు ప్రారంభం



విశాలాంధ్ర - ఆలూరు : మొలగవల్లి గ్రామంలో చెన్నకేశవ స్వామి రథోత్సవాన్ని పురస్కరించుకుని పటేల్ యాదవ్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను ఈ సంవత్సరం మరింత వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం ఈ పోటీలను ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించారు. గ్రామ పెద్దలు రిబ్బన్ కట్ చేసి పోటీలకు శ్రీకారం చుట్టగా, అనంతరం చెన్నకేశవ స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. పాల్గొనే జట్ల కోసం ఆకర్షణీయమైన బహుమతులను ప్రకటించారు ప్రథమ బహుమతిగా రూ.30 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.20 వేలు, తృతీయ బహుమతిగా రూ.10 వేలు నగదు పురస్కారాలు ఇవ్వను న్నారు. అదనంగా ప్రతిభ కనబరిచిన ఆటగాళ్లకు బెస్ట్ ప్లేయర్ ప్రత్యేక బహుమతులు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రథోత్సవ వేడుకలతో పాటు జరుగుతున్న క్రీడా కార్యక్రమాలు గ్రామంలో పండుగా వాతావరన్ని నింపాయి. ప్రతి సంవత్సరం గ్రామ క్రీడాపారం పర్యాన్ని మరింత బలపర్చడమే తమ లక్ష్యమని గ్రామ పెద్దలు చెప్పారు. పోటీలు పూర్తిగా శాంతియుత వాతావరణంలో, క్రీడా నియమాలను కట్టుదిట్టంగా పాటిస్తూ నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు స్పష్టం చేశారు.

సాగును లాభసాటిగా మార్చేందుకే రైతన్న మీ కోసం

విశాలాంధ్ర - శిరివెళ్ల : ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం మరో కొత్త కార్యక్రమం చేపట్టిందని రైతన్నల సాగును లాభదాయకంగా మార్చేందుకు రైతన్న మీ కోసం అనే వినూత్నాన్ని నూతన కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు శిరివెళ్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సొసైటీ చైర్మన్ కొండమడుగుల శ్రీనివాసరెడ్డి అన్నారు. మండల పరిధిలోని గోవింద పల్లె గ్రామంలో సొసైటీ సీఈవో మహబూబ్ బేగ్ అధ్యక్షతన రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ గంగ దాసరి శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపీటీసీ గంగదాసరి లక్ష్మిరెడ్డి, శిరివెళ్ల సొసైటీ సిబ్బంది వ్యవసాయ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నిక పట్ల హర్షం

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంసి.సుంకన్న ఎన్నిక పట్ల ఆదోని, కౌతాళం మండల శాఖల పక్షన ఎస్టియూ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంసి.సుంకన్న మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకాన్ని ఉంచి అత్యున్నతమైన పదవిని ఇచ్చి మరింత బాధ్యతను పెంచడం జరిగిందన్నారు. జిల్లాలో ఏ ఒక్క ఉపాధ్యాయుడికి సమస్య వచ్చిన తనవంతుగా వెన్నంటు ఉంటూ పరిష్కా రానికి కృషి చేస్తా నని తెలిపారు. ఉపాధ్యాయుల హక్కులు, న్యాయ పరమైన కోరికలు పరిష్కరించుకునేందుకు న్యాయ పోరాటాలు చేసి సాధించుకోవడం జరుగుతుందన్నారు. తనకు ఇచ్చిన అత్యున్న తమైన పదవిని న్యాయం చేస్తాను తప్ప ఒమ్ము చేయబోనన్నారు.

రైతుల సంక్షేమమే ఎన్డీయే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - వెలుగోడు: వెలుగోడు మండలం అబ్బుల్లాపురం గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమంలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రతి ఇంటింటికి తిరిగి రైతులకు కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ పంచసూత్రాలతో రైతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ హిరా నాయక్, వ్యవసాయ అధికారిణి స్వాతి, తహసీల్దార్ శ్రీనివాసులు గౌడ్, ఎంపిడిఓ మధుసూదన రెడ్డి, ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ కృష్ణా రెడ్డి, టిడిపి నాయకులు రఘుస్వామిరెడ్డి, అబ్దుల్ కలాం, డాక్టర్ జాకీర్, ఖలీల్ ఆత్మకూరు పట్టణ బాష పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు న్యాయం జరిగేలా చూడాలి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: నంద్యాల నూనెపల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద ఉన్న చిరు వ్యాపారస్తుల జీవనం కోసం న్యాయం చెయ్యాలని కోరుతూ న్యాయశ, ముస్లిం మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయ కులు తోటమద్దులు, శ్రీనివాసమూర్తి, సీఈబీపెం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, సిఐటియు పట్టణ అధ్యక్ష, కార్య దర్శులు కే మహమ్మద్ గౌస్, పి.వెంకట లింగంలతో పాటు టిడిపి సీనియర్ నాయకులు మిద్దె ఉసేని, మాజీ కౌన్సిలర్ శివశంకర యాదవ్, గుద్దేటి వెంకటేశ్వర్లు, బ్యాంకు తిమ్మయ్యలు పాల్గొన్నారు. నూనెపల్లె ఫ్లైఓవర్ ప్రారంభమైన నాటి 30 సంవత్సరాల నుండి చిరు వ్యాపారస్తులు చిన్న చిన్న దుకాణాలు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారని, అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పట్టణ అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయడం జరిగిందని, అక్కడి ప్రాంతంలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం అనుకుంటుందని ప్రజలంతా చర్చించుకుంటున్న నేపథ్యంలో బ్రిడ్జి కింద చిన్న చిన్న దుకాణాలు పెట్టుకుని కుటుంబ పోషణ కోసం గడుపుతున్న వారి జీవితాలు రోడ్డున పడే అవకాశం ఉందని, వారందరి కోసం కర్నూలులో మాదిరిగా గదులు నిర్మించి వారికే ఇవ్వాలని, పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేసి ప్రజల సౌకర్యార్థాలను తీర్చాలని కోరారు. అనంతరం మంత్రి ఫరూక్ స్పందిస్తూ మీరు ఇచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని అధికారులతో చర్చించి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.

గుండ్రేవుల ప్రాజెక్టు సాధించేంత వరకు పోరాడుతాం

విశాలాంధ్ర - కర్నూలు సీటీ : జిల్లా ప్రగతికి గుండ్రేవుల ప్రాజెక్టు ద్వారానే బలమైన పునాది పడుతుందని, గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మించేంత వరకు పోరాడుతామని కర్నూలు ప్రగతి సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.శ్రీహర్ష అన్నారు. నగరంలోని ధర్నా చౌక్ వద్ద జల సమర దీక్ష చేపట్టిన ఆయనకు రెండో రోజు రైతు సంఘం నాయకులు రామకృష్ణారెడ్డి, పులకుర్తి భాస్కర్ రెడ్డి, సుంకన్న, సీపీఎం నాయకులు రామకృష్ణ, ఏపీ సర్పంచ్ సంఘం ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్ రెడ్డి, కర్నూలు మేధావుల ఫోరం కన్వీనర్ మన్సూర్ రహేమాన్, డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, కార్పొరేటర్ విక్రమసింహ రెడ్డి, టీచర్స్ యూనియన్ నాయకులు రత్నం, భజరంగదళ్ ప్రతాపరెడ్డి, సిపిఎం, జర్నలిస్టు సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శ్రీహర్ష మాట్లాడుతూ కర్నూలు నగరంతో పాటు పరిసర గ్రామాల్లో 10 లక్షల మంది ప్రజలకు, 2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మించడం ద్వారా జిల్లా అన్ని రంగాల్లో వృద్ధి సాధించేందుకు ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో కేపియస్ నాయకులు హరినాథ్, శ్రీనివాసులు, నౌషధ్, రామాంజనేయులు, ప్రేమ్, భార్గవ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - కోడుమూరు : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ,రైతు సంక్షేమమే ధ్యేయంగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని కర్నూలు డివిజన్ ఏడీఏ ఎస్.సాలురెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పాలకుర్తి, వెంకటగిరి, వర్కూరు గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి ఎస్.రవిప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు.అయితే ఈ కార్యక్రమాన్ని కర్నూలు డివిజన్ ఏడీఏ ఎస్ సాలురెడ్డి ఆయా గ్రామాల్లో వారితో పాటు పర్యటించి, రైతన్నా మీ కోసం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏడిఏ సాలురెడ్డి మండల స్థాయి అధికారులతో కలిసి రైతుల ఇళ్ల వద్ద, రచ్చకట్టల వద్ద నిర్వహించిన కార్యక్రమంలో రైతన్నా మీకోసం పథకం విషయాన్ని రైతులకు వివరించి, పంచసూత్రాలపై అవగాహన కల్పించారు. టిడిపి మండల కన్వీనర్ ఎల్ రామకృష్ణారెడ్డి, రవీంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకునేందుకే రైతన్న- మీకోసం

విశాలాంధ్ర - పాములపాడు : రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకే రైతన్న-మీకోసం ఇంటింటి కార్యక్రమం అని నందికొట్కూరు ఎమ్మెల్యే గీత జయసూర్య తెలిపారు. మండలంలోని జూటూరు గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన రైతన్నా - మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా పాల్గొని రైతుల ఇంటింటికి తిరిగి రైతన్నా-మీకోసం పాంప్లెట్ పేపర్ లు పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వంలో రైతులకు అండగా అమలుచేసిన పథకాల గురించి ప్రభుత్వ అధికారులు,నాయకులతో కలిసి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలోఎంపీడీవో-ఎస్.చంద్ర శేఖర్, వ్యవసాయ అధికారి మహేశ్వర్రెడ్డి డిప్యూటీ ఎంపీడీవో సులోచన, ఎస్ఐ సురేష్ బాబు, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు, మండల కన్వీనర్- జి.రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

విశాలాంధ్ర-అవుకు: ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని హాండ్స్ ఎన్జీవో ప్రివెన్షన్ యూనిట్ సభ్యురాలు శాంతి అన్నారు. మంగళ వారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్ఐవిపై హాండ్స్ ఎన్జీవో ప్రివెన్షన్ యూనిట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యూనిట్ సభ్యురాలు శాంతి మాట్లాడుతూ ఎయిడ్స్ రావడానికి ముఖ్యంగా నాలుగు ప్రధాన కారణాలు ఉన్నాయన్నారు. కళాశాల లెక్చరర్ రంజిత్ నాయక్, వెంకటయ్య, భవాని, సౌమ్య లతా పాల్గొన్నారు.

కృపా సాగర్ చావుకు కారణమైన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: పట్టణంలో కృపా సాగర్ చావుకు న్యాయం కావాలి అంటూ అన్న దినేష్ ప్రజా సంఘాల వారిని వెంటబెట్టుకుని వారి ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి సోమప్ప సర్కిల్ మీదుగా అంబేద్కర్ విగ్రహం దగ్గరకు చేరుకుని ఆయనకు పూలమాలవేసి తన తమ్ముడిని చంపిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని నినదించి మరల ఎమ్మార్వో కార్యాలయానికి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీగా రావడం జరిగింది. ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున కృపా సాగర్ చావుకు న్యాయం కావాలంటూ, అతడిని వేధింపులకు గురిచేసి చనిపోయేలా చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని ప్రజా సంఘాల వారు ఉవ్వెత్తున నినదించడం జరిగింది. వారు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని డిటి వీరేంద్ర గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం మృతుని అన్న దినేష్ మాట్లాడుతూ తన తమ్ముడు ఐదుగురు బ్లాక్ మెయిల్ వేధింపుల వల్ల నవంబర్ 7వ తేదీన తను నిర్వహిస్తున్న మెడికల్ ల్యాబ్లో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని చనిపోయాడని, 8వ తేదిన ఎమ్మిగనూరు అర్బన్ పోలీస్ స్టేషన్ నందు ఐదుగురుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. నిందితులను అరెస్ట్ చేసి మాకు న్యాయం చేయాలన్నారు.

ఉత్తమ క్రీడాకారులుగా నిలిపే సత్తా పీఈటీలకే సాధ్యం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల: ప్రతి విద్యార్థిలో క్రీడాస్ఫూర్తిని నింపుతూ ఉత్తమ క్రీడాకారులను తయారుచేసే సత్తా ఒక్క వ్యాయామ ఉపాధ్యాయులకే ఉందని గురు రాజా ఇంగ్లీషు మీడియం పాఠశాల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి తెలిపారు. జాతీయ వ్యాయామ విద్యా పితామహుడు హ్యారీ క్రో బక్ జయంతిని పురస్కరించుకొని వ్యాయామ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని నిర్వహించారు. స్థానిక శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డైరెక్టర్ షేక్షావలి రెడ్డి వ్యాయామ ఉపాధ్యాయులను సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయుడు లేనిదే ఎక్కడ క్రీడలు జరగవని, క్రీడలకు ప్రోత్సహిస్తూ అత్యుత్తమ క్రీడాకారులను తయారుచేసే సత్తా వారికే ఉందని తెలిపారు. విద్యార్థులను క్రీడల పట్ల ఆసక్తి పెంచి వారిలో క్రీడాకారులను బహిర్గతం చేసి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వారికి గుర్తింపు ఇచ్చేలా శిక్షణ ఇస్తున్నారని వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు.

రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మండలంలోని నల్లగట్లలో మంగళవారం జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ఏడిఏ విజయ శేఖర్, ఏవో కిషోర్ కుమార్ రెడ్డిలు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతి రైతు ఇంటికి వెళ్లి రైతులకు ఇచ్చిన పథకాలు వివరించడం జరిగింది. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలో భాగంగా అన్నదాత సుఖీభవ నిధులు ఇప్పటికే రైతుల ఖాతాలోకి జమ చేయడం జరిగిందన్నారు. రైతులకు సబ్సిడీ పై యూరియా తదితర ఎన్నో పథకాలను ప్రభుత్వం రైతులకు అందిస్తున్నదన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు, సలహాలు పాటించి పంటలపై అధిక దిగుబడులు సాధించాలన్నారు.

విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ

విశాలాంధ్ర - ఆత్మకూరు రూరల్ : మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిరుపేద గ్రామీణ విద్యార్థినులు 20 మందికి కొత్త సైకిళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన డివైన్ వర్డ్ సోషల్ సర్వీస్ సొసైటీ సంస్థ నుండి రెవరెండ్ ఫాదర్ సురేష్ 20 సైకిళ్లను ఉచితంగా వారి సంస్థ తరఫున పేద విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ సురేష్, వెంకటాపురం గ్రామ సర్పంచ్ మహానంది గంగాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.లలిత కుమారి మాట్లాడుతూ గ్రామీణ వెనుకబడిన విద్యార్థులకు ఈ సైకిల్ లను అందజేయడం వల్ల వారి విద్యాభివృద్ధికి తోడ్పడుతుందని తెలియజేశారు. పాఠశాలకు దాతలు అందజేసిన సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని కోరారు. ఆర్థికంగా వెనుకబడిన మరియు గిరిజన ప్రాంత విద్యార్థినులకు సైకిళ్లను అందజేయడం వల్ల పాఠశాలలో డ్రాప్ అవుట్ శాతం తగ్గుతుందని బాలికల విద్య అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ కో అప్టేట్ మెంబర్ మరియు స్థలదాత మహానంది రాజేంద్రనాథ్ రెడ్డి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఏర్వ రమణారెడ్డి, కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు వెంకటరమణ, గాలిబ్, పుష్పలత, దాస్, స్నేహలత, వలి బాష, శోభన్ బాబు నాయక్, మంజువాణి, పద్మావతి, కృష్ణుడు, సుధాకర్, ఫరీదా భాను, ఉషారాణి, సరళ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

వ్యాయామ ఉపాధ్యాయుడికి సత్కారం

విశాలాంధ్ర - ఆత్మకూర్ టౌన్: జిల్లా స్థానిక గురురాజా విద్యా సంస్థలో వ్యాయామ విద్య పితామహుడు హార్రీ క్రో బక్ జయంతి పురస్కరించుకొని గత కొన్నేళ్లుగా వ్యాయామ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ పాఠశాలలో అంకిత భావంతో, బాధ్యతతో పనిచేస్తూ విద్యార్థులను, క్రమశిక్షణలో నిలుపుతూ క్రీడాకారులను జిల్లా రాష్ట్ర జాతీయ బేస్ బాల్ క్రీడలలో క్రీడాకారులను తీర్చిదిద్దినటువంటి వ్యాయామ ఉపాధ్యాయుడు పుల్లయ్యను గురురాజా విద్యా సంస్థ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి వ్యాయామ విద్య ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం పెద్దపీట

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: మైనార్టీల సంక్షేమానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. మంగళవారం మస్జిద్ ముతవల్లీలకు గౌరవ వేతనం, మస్జిద్‌ల మరమ్మత్తులకు నిధులు కేటాయించేందుకు రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి ఫరూక్‌కి కృతజ్ఞతగా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డిని ఘనంగా ముతవల్లీలు, ముస్లిం మత పెద్దలు సత్కరించారు. మైనార్టీల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బుడ్డా కుటుంబానికి అండగా ఉంటామని ఉద్ఘటన చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నూర్ బేగ్, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

మూడు గ్రామాల్లో రైతన్న మీకోసం

విశాలాంధ్ర - రుద్రవరం: మండలంలోని కోటకొండ, ఎల్లా వత్తుల, చిన్నకంబలూరు గ్రామాలలో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఎంపీడీఓ భాగ్యలక్ష్మి, వ్యవసాయ అధికారి సుమతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ప్రతి రైతుల వివరాలు నమోదు చేయాలనీ అలాగే రైతులకు కావలసిన వ్యవసాయ పరికరాలు డ్రిప్, స్ప్రింక్లర్స్ పోర్టలలో నమోదు చేయాలని తెలిపారు. సిబ్బందికి రైతుల అభివృద్ధికి తోడ్పా డాలని సూచించారు. ఈ కార్యక్రమం లో విస్తరణ అధికారులు, వీఆ ర్వోలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణ పూర్తయిన మహిళలను అభినందించిన బీసీ ఇందిరా రెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె: శిక్షణ పూర్తయిన మహిళలను బిసి ఇందిరారెడ్డి అభినందించారు. మంగళవారం నాడు పట్టణంలోని సచివాలయంలో ఎంఎస్ ఎంఈ సంస్థ స్పాన్సర్షిప్‌తో ర్యాంప్ కార్యక్రమం ద్వారా 60 మంది మహిళలకు 90 రోజుల పాటు బ్యూటిషన్ కోర్స్ శిక్షణ పూర్తి చేశారు. ముఖ్య అతిథిగా బీసీ ఇందిరా రెడ్డి హాజరై కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన 60 మంది మహిళలను అభినందించారు. భవిష్యత్తులో కూడా మహిళలను ఆత్మనిర్భరులుగా తీర్చిదిద్దేందుకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.

అంగరంగ వైభవంగా చెన్నకేశవుల స్వామి జాతర

విశాలాంధ్ర -ఆలూరు: మండలంలోని మొలగవల్లి గ్రామంలో ప్రతి సంవత్సరం ఎంతో సంప్రదాయబద్ధంగా జరిగే శ్రీ చెన్నకేశవుల స్వామి జాతర ఈసారి మరింత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ, అంగరంగ వైభవంగా మంగళవారం నిర్వహించారు. తెల్లవారుజామున స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకారాలు జరిపి జాతర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని ప్రతి వీధి దీపాల వెలుగులతో, రంగురంగుల తోరణాలతో, దేవుడి నామస్మరణతో మరింత సందడి వాతావరణాన్ని సంతరించుకుంది. స్వామివారి దర్శనం కోసం పరిసర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పాల్గొన్నారు. మహా మంగళహారతితో జాతర కార్యక్రమాలు ఘనంగా ముగిశాయి.